పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్న కలెక్టర్

కోహెడ/సిద్దిపేట అర్బన్, ఆగస్టు 6 : పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కలెక్టర్ మను చౌదరి తెలిపారు. కోహెడ మండలంలోని తంగల్లపల్లి గ్రామ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో స్వచ్ఛదనం– పచ్చదనం పనులను పరిశీలించి మొక్కలు నాటారు. తెలంగాణ నిర్మాత జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. 10వ తరగతి విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ఆయన వెంట తహసీల్దార్ సురేఖ, డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర, మాజీ సర్పంచ్ నాగేశ్వరి–శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ హిమబిందు, పాఠశాల సిబ్బంది, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడికి నివాళి

మిరుదొడ్డిలో రామలింగారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, ఆగస్టు 6 : దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగా రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మిరుదొడ్డిలో బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గానికి దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక, ఆగస్టు 6 : దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి వర్ధంతిని మంగళవారం దుబ్బాకలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజమౌలి, వనితాభూంరెడ్డి, ఎల్లారెడ్డి, కైలాష్, శ్రీనివాస్, స్వామి, కిషన్‌రెడ్డి, భూంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పర్స కృష్ణ, బానాల శ్రీనివాస్, వంశీ, నరేశ్, పండు, దుబ్బాక, మిరుదొడ్డి, రాయపోల్, దౌల్తాబాద్ మండలాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

కస్తూర్బాలో ఎస్‌వోను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న డీఈవో శ్రీనివాస్ రెడ్డి

మిరుదొడ్డి, ఆగస్టు 6 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను బోధించడానికి కృషి చేస్తున్నదని డీఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రొఫెషర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం చెప్యాల జడ్పీ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో జోగు ప్రభుదాస్, ఎస్‌వో స్వర్ణలత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముర్రుపాలతో బిడ్డకు ఆరోగ్యం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ సాయికిరణ్

గజ్వేల్, ఆగస్టు 6: అప్పుడే జన్మించిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని గజ్వేల్‌లోని జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్ అన్నారు. మంగళవారం మాతా శిశు దవాఖానలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తల్లి పాల ప్రాముఖ్యతపై గ్రామాల్లో గర్భిణిలు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో సరిత, వైద్యులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి : జయశంకర్ సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తు బీఆర్ఎస్ పార్టీ నాయకులు

గజ్వేల్: మున్సిపల్ కార్యాలయంలో..

జోహార్.. జయశంకర్ సార్

■ జిల్లాలో జయంత్యుత్సవాలు ■ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు
■ పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంని మంగళ వారం జిల్లాలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మాట్లాడారు. తెలంగాణను పలవరించి.. కలవరించి జీవితాంతం తెలంగాణే శ్వాసగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆయన తెలంగాణ కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

- న్యూస్ నెట్‌వర్క్, సిద్దిపేట జిల్లా, ఆగస్టు 6

కొమురవెల్లి: నివాళులర్పిస్తున్న ఎంపీడీవో తదితరులు

అక్కన్నపేట: ఎంపీడీవో కార్యాలయంలో..

ములుగు: జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యాన వర్సిటీ వీసీ నీరజా ప్రభాకర్, అధికారులు

సిద్దిపేట: జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ మాజీచైర్మన్ రాజనర్సు, పాలక వర్గ సభ్యులు

కొండపాక : కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో..

సిద్దిపేట: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

'కొమురవెల్లి మల్లన్న' ఉద్యోగుల బదిలీలు

■అర్ధరాత్రి దాటిన అనంతరం ఉత్తర్వులు ■ 20 ఏండ్ల అనంతరం ట్రాన్స్‌ఫర్లు

చేర్యాల, ఆగస్టు 6 : సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ఉద్యోగులను రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ బదిలీ చేశారు.అర్ధరాత్రి దాటిన అనంతరం బదిలీకు సంబంధించిన ఉత్తర్వులు రావడంతో ఉద్యోగులు ఆందోళనకు గురయ్యరు.

లక్ష్మీనరసింహ ఆలయానికి

కొమురవెల్లి మల్లన్న ఆలయ ఉద్యోగులు ఎక్కువ సంఖ్య లో యాదగిరిగుట్ట లక్ష్మీనర సింహ దేవాలయానికి బదిలీ అయ్యారు. కొమురవెల్లి మల్ల న్న ఆలయానికి కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి, యాదగిరిగుట్ట శ్రీ ల క్ష్మీనరసింహస్వా మి దేవాలయ ఉద్యోగులు బదిలీపై వచ్చారు. కొమురవెల్లి మల్లన్న ఆలయ విద్యుత్ ఏఈ బి.అంజయ్య యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి బదిలీ కాగా ఆయన స్థానంలో యాదగిరిగుట్ట దేవాలయంలో విద్యుత్ విభాగంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పని చేస్తున్న ప్రభాకర్ రావు కొమురవెల్లికి వచ్చారు. కొమురవెల్లి మల్లన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న పి.మాధవి, ఈ.సందీప్ యాదగిరిగుట్ట దేవాలయానికి బదిలీ అయ్యారు. ఇరువురి స్థానాల్లో యాదగిరిగుట్టలో పని చేస్తున్న నరసింహులు, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజ్యం కొమురవెల్లికి బదిలీపై వచ్చారు.కొమురవెల్లిలో ఖాళీగా ఉన్న రెండు సూపరింటెండెంట్ పోస్టులను దేవాదాయశాఖ ఉన్నతాధికారులు భర్తీ చేశారు.

వేములవాడ నుంచి..

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయం నుంచి శ్రీరాములు, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుంచి సురేందర్‌ను కొమురవెల్లి సూపరింటెండెంట్లుగా బదిలీ పై వచ్చారు.20 ఏండ్ల అనంతరం కొమురవెల్లి మల్లన్న ఆలయంలో బదిలీలు జరిగాయి. గతంలో జరిగిన బదిలీల్లో భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయాలకు బదిలీ పై వెళ్లారు.తాజాగా నలుగురు ఉద్యోగులు బదిలీ కాగా వారి స్థానాల్లో ముగ్గురు యాదగిరిగుట్ట నుంచి రాగా ఖాళీగా ఉన్న సూపరింటెండెంట్ పోస్టులను కొండగట్టు,యాదగిరిగుట్ట దేవాలయాలకు చెందిన ఉద్యోగులతో భర్తీ చేశారు. కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ఏఈవోలుగా పని చేస్తున్న గంగా శ్రీనివాస్ ఇటీవల సస్పెన్షన్‌కు గురికాగా, మరో ఏఈవో బుద్ధి శ్రీనివాస్ సైతం బదిలీ అవుతారని ప్రచారం జరిగినప్పటికీ ఎలాంటి మార్పు జరగలేదు.

అధికారులు అందుబాటులో ఉండాలి

హుస్నాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఆగస్టు 6: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ విధులు నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ ఐవోసీ భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించి ఏమైనా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పనుల్లో ఏమాత్రం జాప్యం జరుగరాదన్నారు. సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పాలన

పేదల అభ్యున్నతే ధ్యేయంగా, వెనుబడిన వర్గాలు, ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ఉద్యమాలు చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి అమరులైన వారి ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్రంలో పరిపాలన కొనసాగుతున్నదని రవాణా, బీసీ సంక్షే మ శాఖ మంత్రి పొ న్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్‌సార్ వర్ధంతి, ప్రజాగాయకుడు గద్దర్, సియాసత్ ఎడిటర్ అలీఖాన్ వర్ధంతి సభ జేఏసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ కర్తగా తెలంగాణ సాధనకు కారకులైన జయశంకర్‌సార్ చేసిన సేవలను కొనియాడారు.

గద్దర్‌కు ప్రత్యేకమైన అనుబంధం ఉంది

ప్రజాయుద్ధ నౌక గద్దర్‌కు హుస్నాబాద్ ప్రాంతానికి ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. అమరవీరుల స్థూపాన్ని ఆయన ఆధ్వర్యంలో ఆవిష్కరించుకొన్నామని, అనంతరం పలుమార్లు స్థూపాన్ని, ఈ ప్రాంతాన్ని సందర్శించారన్నారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, కోహెడ కొమురయ్య, చిత్తారి పద్మ, దండి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ముగియనున్న రైతు బీమా దరఖాస్తు గడువు

చేర్యాల/మిడ్‌దొడ్డి, ఆగస్టు 6 : రైతు బీమా దరఖాస్తు చేసుకునే గడువు బుధవారంతో ముగియనున్నదని ఏవోలు ఆఫ్రోజ్, మల్లేశం తెలిపారు. ఇప్పటి వరకు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోని రైతులు ఆయా గ్రామాల్లో ఏఈవోలకు దరఖాస్తులను అందజేయాలని కోరారు .ఇప్పటికే ఒకసారి గడువు ముగిసిందని, రైతులకు బీమా కల్పించాలని వ్యవసాయశాఖ మరో అవకాశం కల్పించిందన్నారు.

పాఠశాలకు ఆర్థికసాయం అందజేత

తొగుట ఆగస్టు 6 : మండల పరిధిలోని గుడికందులలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సెక్రటేరియట్ రిటైర్డ్ సెక్షన్ ఆఫీసర్ సోమ మాల్లారెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.అంజిరెడ్డి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, వేణు, లావణ్య, షబ్బీర్, భాస్కర్‌రెడ్డి, వెంకటస్వామి, రవీంద్రారెడ్డి, హన్మారెడ్డి, భిక్షపతి, కనకరాములు, శివయ్య, వెంకట్ పాల్గొన్నారు.

చేర్యాల ఎస్సైకి సన్మానం

చేర్యాల, ఆగస్టు 6 : చేర్యాల నూతన ఎస్సైగా వీరేశ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు జయలక్ష్మి పాల్గొన్నారు.

మద్దూరు ఎస్సైగా మహబూబ్

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 6: మద్దూరు ఎస్సైగా షేక్ మహబూబ్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన షేక్ యూనుస్ అహ్మద్ నెల రోజుల క్రితం కరీంనగర్ కమిషనరేట్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో మెదక్ జిల్లా చిలిపిచెడ్ ఎస్సై షేక్ మహబూబ్ బదిలీపై వచ్చారు.

కుక్కల దాడిలో 81 జీవాలు మృత్యువాత

మృతి చెందిన జీవాల వద్ద రోదిస్తున్న నంగి చంద్రయ్య, నంగి కొమురయ్య

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 6: వీధి కుక్కల దాడిలో జీవాలు మృత్యువాత పడిన ఘటన మంగళవారం మద్దూరులో జరిగింది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన నంగి చంద్రయ్య, నంగి కొమురయ్యలు సోమవారం ఉదయం మేత కోసం జీవాల మందను బయటకు తీసుకెళ్లి సాయంత్రం గ్రామంలోని దొడ్లలో తోలి ఇంటికివెళ్లారు. రాత్రి వేళ దొడ్లలోకి వీధి కుక్కలు ప్రవేశించి, జీవాల మందపై దాడికి దిగాయి. ఈ ఘటనలో 81 జీవాలు మృతి చెందగా మరికొన్ని జీవాలు తీవ్రంగా గాయపడ్డాయి. జీవాల మృతితో సుమారు. రూ. 10లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. ఘటనా స్థలాన్ని గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆలేటి యాదగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, మాజీ ఎంపీటీసీ భూర్గు నర్సింహులు, బీజేపీ నాయకుడు మోకు ఉదయ్‌కుమార్‌రెడ్డిలు సందర్శించి, బాధితులను ఓదార్చారు. ప్రభుత్వం నష్టపోయిన పెంపకందార్లను ఆదుకోవాలని కోరారు.

హుస్నాబాద్‌టౌన్: మాట్లాడుతున్న మున్సిపల్ డీడీ సాయినాథ్

చేర్యాల : నీటి ట్యాంకులను శుభ్రం చేయిస్తున్న చైర్‌పర్సన్

కూటిగల్‌లో ముగిసిన సాయిరోహిత్ అంత్యక్రియలు

సాయి రోహిత్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 6: ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన తుషాలపురం సాయిరోహిత్ మృతదేహం మంగళవారం గ్రామానికి చేరుకుంది. జూలై 22న మృతి చెందిన సాయి రోహిత్ మృతదేహం సుమారు 15 రోజుల తర్వాత గ్రామానికి చేరుకోవడంతో మృత దేహాన్ని చూసేందుకు బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో గ్రామానికి చేరుకున్నారు. మృతదేహాన్ని చూసిన అతని తల్లిదండ్రులు మంగ–మహదేవ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. మృతదేహం వద్ద తల్లి దండ్రులు, కుటుంబ సభ్యు లు, బంధువుల రోదనలు మిన్నంటాయి. అనంతరం గ్రామంలో సాయిరోహిత్ అంత్యక్రియలు నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సాయిరోహిత్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్‌వై మండల అధ్యక్షుడు బడుగు సాయిలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

సిద్దిపేట: మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల తదితరులు

పరిసరాల శుభ్రతే ముఖ్యం

స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికెళ్లి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పరిసరాలను శుభ్రం చేయించారు. మొక్కలు నాటారు.

- న్యూస్ నెట్‌వర్క్, సిద్దిపేట జిల్లా ఆగస్టు 6

చీడపీడల నివారణపై రైతులకు అవగాహన

జగదేవ్‌పూర్ ఆగస్టు 6 : నిమ్మ, బత్తాయి, సోయాబీన్ పంటల సాగులో వచ్చే చీడపీడల నివారణకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్తవేత్తలు మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో వసంతరావు ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

11మంది బైండోవర్

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 6 : పాత కక్షలతో ఓ వ్యక్తిపై దాడి చేసిన 11 మందిపై కేసు నమోదు చేసి, వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై షేక్ మహబూబ్ ఒక ప్రకటనలో తెలిపారు. రేబర్తి గ్రామానికి చెందిన ఒగ్గు నర్సయ్య, తనతో పాటు భార్యపై పాత కక్షలతో సోమవారం అదే గ్రామానికి చెందిన కురుమ సంఘం సభ్యులు వజ్జొల్ల ఉప్పలయ్య, బెల్లపు యాదయ్య, ఒగ్గు మల్లేశం, ఒగ్గు ఓజయ్య, శవల్ల బాలమల్లు, వజ్జొల్ల పెద్ద రాజయ్య, ఈరి నరేశ్, ఒగ్గు రవి, బియ్య మహేశ్, ఈరి లింగయ్య, ఒగ్గు రమేశ్ దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు 11మందిపై కేసు నమోదు చేసి, తహసీల్దార్ సంజయ్‌కుమార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

పెద్దతండాలో వైద్య శిబిరం

అక్కన్నపేట, ఆగస్టు 6 : మండలంలోని పెద్దతండాలో మంగళవారం అక్కన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యాధికారి రమ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తండాలో విష జ్వరాలు విజృంభించాయనే సమాచారం మేరకు వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. పీహెచ్‌సీ పరిధిలో 15 మందికి సాధారణ జ్వరం ఉందని, మందులు అందజేశామన్నారు.

కొండపాక పీఏసీఎస్‌లో సభ్యత్వ పంచాయితీ

కొండపాక పీఏసీఎస్‌లో సీఈవోతో వాగ్వాదానికి దిగిన రైతులు

కొండపాక (కుకునూరుపల్లి), ఆగస్టు 6 : స్థానిక పీఏసీఎస్‌లో మంగళవారం రైతులు సభ్యత్వ నమోదు కోసం బ్యాంకు అధికారులతో వాగ్వాదం పెట్టుకున్నారు. సమారు 50 మంది రైతులు 30 రోజుల క్రితం ప్రాథమిక సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. సభ్యత్వం ఇవ్వకపోవడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు బొద్దుల తిరుపతి రైతులతో కలిసి బ్యాంకు సీఈవో రాజును ప్రశ్నించగా చైర్మన్ ఇవ్వొద్దన్నారని తెలుపడంతో వెంటనే డీసీవోకు ఫోన్ చేసి సమస్య తెలుపడంతో స్పందించిన డీసీవో 2 రోజుల్లో దరఖాస్తు చేసుకున్న రైతులకు సభ్యత్వం ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు బీఆర్ఎస్ నాయకుడు బొద్దుల తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు.

ఓయూలో సమస్యలు పరిష్కరించాలి

ఓయూ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

సిద్దిపేట టౌన్, ఆగస్టు 6 : సిద్దిపేట ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కళాశాలలో నెలకొన్న సమస్యల తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు మంగళవారం కళాశాల ఎదుట నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఓయూ వైస్ చాన్సలర్ వెంటనే స్పందించి క్యాంపస్ విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు మహేశ్, వేణు, నీరజన్, రమేశ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొండపాక (కుకునూరుపల్లి), ఆగస్టు 6 : కొండపాక మండలంలోని దుద్దెడ శివారులోని రాజీవ్ రహదారి రోడ్డు పక్కన చెట్ల పొదల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం త్రీటౌన్ పోలీసులు గుర్తించారు. మృతుడి వయస్సు 40 నుంచి 45 ఏండ్లు ఉంటుందని, కొద్దిగా గడ్డం పెరిగి ఉందని, మృతుడి ఒంటిపై ఎరుపు రంగు ఫుల్ షర్ట్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, బ్లూ కలర్ డ్రాయర్ ఉందన్నారు. మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ దవాఖానలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతదేహాన్ని గుర్తిస్తే 8712667317 నంబర్‌కు ఫోన్ చేయాలని త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు.

క్రీడా దుస్తులు పంపిణీ

దుబ్బాక, ఆగస్టు 6 : దివంగత ఉపాధ్యాయుడు కొండపాక బాలకృష్ణారెడ్డి స్మారకంగా ఆయన కూతుళ్లు కవిత, సునిత, అనిత పాఠశాలలోని 322 మంది విద్యార్థులకు రూ.1.20 లక్షల విలువైన క్రీడా దుస్తులను ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ... తనకు విద్యా బుద్దులు నేర్పించిన గురువు కొండపాక బాలకృష్ణారెడ్డి అని ఆయన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి వైద్యాధికారిగా ధన్‌రాజ్

సిద్దిపేట, ఆగస్టు 7 : జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారిగా ధన్‌రాజ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. డైరక్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారి రవీంద్రనాయక్, కలెక్టర్ మను చౌదరి ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

మతిస్థిమితం లేని వృద్ధుడి అప్పగింత

హుస్నాబాద్, ఆగస్టు 6: హుస్నాబాద్ పట్టణంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఓ వృద్ధుడిని స్థానిక పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. పట్టణంలో కొద్ది రోజులుగా రోడ్ల వెంట తిరుగుతున్న వృద్ధుడి స్వగ్రామం, కుటుంబ సభ్యుల ఆచూకీ తెలుసుకోవాలని సీఐ శ్రీనివాస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఏఎస్సై మల్లేశం సోషల్ మీడియాలో వృద్ధుడి ఫొటో పెట్టి ప్రచారం చేశారు. దీంతో వృద్ధుడి ఆచూకీ లభించింది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన పల్లె శంకరయ్యగా గుర్తించారు. కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌కు రాగా వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వృద్ధుడిని అప్పగించారు. వృద్ధుడిని కుటుంబ సభ్యులకు అప్పగించడానికి కృషి చేసిన ఏఎస్సై మల్లేశంతో పాటు పోలీసు సిబ్బందిని అధికారులు, ప్రజలు అభినందిస్తున్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలుచేయాలి

వర్గల్, ఆగస్టు 6: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఎస్సీవర్గాల ఉన్నతి కోసం చేవెళ్లలో చేసిన డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని మంగళవారం తహసీల్దార్ బాల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాల్‌రెడ్డి నత్తిశివకుమార్, రమేశ్, శ్రీరామ్, దిండినాగరాజు, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

99–2000కి చెందిన పదో తరగతి బ్యాచ్ మిత్రులు మంగళవారం ఆయన కుటుంభ సభ్యులను పరామర్శించి రూ.24 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మునిగడప మాజీ ఎంపీటీసీ కిరణ్‌గౌడ్ వారి స్నేహితులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

అక్కన్నపేట, ఆగస్టు 6 : ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి చేస్తున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శశిధర్ శర్మ అన్నారు. మంగళవారం పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్